విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 14, మే 2023

రాజీమార్గమే రాజమార్గము

విశాలాంధ్ర-డోన్ : రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి తంగమని అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని కోర్టు ఆవరణలో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ హనీషా తో కలిసి లోక ఆదాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షణికావేశంలో చేసుకున్న గొడవల కేసులు పెట్టుకుని కోర్టు చుట్టూ తిరిగే కన్నా రాజీ చేసుకోవడమే మంచిదన్నారు. కేసు గెలిస్తే ఒకరే గెలుస్తారని....రాజీమార్గం ద్వారా ఈరుపార్టీలు గెలిచినట్లు అన్నారు. క్షణికావేశలతో గొడవలకు వెళ్లకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. కేసులు పెట్టుకోవడం వల్ల సమయం వృధాతోపాటు డబ్బులు ఖర్చులు పెట్టుకోవాల్సి ఉంటుంది అన్నారు. కావున అందరూ చట్టాల గురించి తెలుసుకొని అందుకు అనుగుణంగా నడవాలని సూచించారు. అనంతరం వివిధ కేసుల్లో ఉన్న కేసులు 941 కేసులు రాజీ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్స్ జె.రవి మోహన్, మనోహర్,సరిత లు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మొబైల్ యాప్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ తో ఈ నెల 15న నంద్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించింది అన్న ధర్నాలుజయప్రదం చేయా లని రైతు సంఘం నాయకుడు టీ రామ చంద్రుడు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బోయలకుంట్ల ,చెన్నూరు, మహాదేవ పురం తదితర గ్రామాలలో ఉపాధి హామీ కూలిలు పనులు చేస్తున్న ప్రదేశానికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సమావేశం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్లో నిధులు గతం కంటే చాలా తక్కువ కేటాయించిందని, వారి కూలీల హాజ రు కోసం గతంలో ఉన్నటువంటి విధానాన్ని రద్దుచేసి ఫోటో యాప్ విధానాన్ని తీసుకువచ్చిందని, ఈ విధానం వల్ల హాజరైన కూలీల ను కూడా హాజరు కానట్లు చూపిస్తుం దని ఫలితంగా వారి కూలి తగ్గిపో తున్నదన్నారు. పనిచేసిన కూలీల డబ్బులు కూడా సక్రమంగా సకాల ంలో చెల్లించుటకు నిధులు లేవని చెపుతున్నారనీ సూచించారు. పెరిగిన నిత్యావ సర వస్తువుల ధరలు కనుగొనంగా ఉపాధి కూలీల కూలి రేట్లు పెరగడం లేదన్నారు. 200రోజులు పనులు కనిపించాల్సి నటువంటి ప్రభుత్వాలు రోజు రోజుకు పని దినాలను తగ్గిస్తున్నాయ న్నారు. రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 15వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగుతుందని, ఈ ధర్నాలో ఉపాధి కూలీలందరూ పాల్గొని ధర్నాను జయప్రదం చేయవ లసిందిగా వారు కోరారు. భాస్కర్, యాకూబ్, పౌల్ పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లి : ఈనెల 15న భవనిర్మాణ కార్మిక సమస్యలపై చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయా లని నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలకృష్ణ పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లా డుతూ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. 2019నుండి భవన నిర్మాణ కార్మికులు 32వేల మంది కార్మికులు పరిహారం కోసం దరఖాస్తు చేస్తున్నప్పటికీ ఇంత వరకు ఏ ఒక్క పరిహారాన్ని అందజేయకపోవడం దారుణమని వారన్నారు. 50 సంవత్సరాల వయసు గల భవన నిర్మాణ కార్మికులకు నెలకు సామాజిక పెన్షన్ 6000 మంజూరు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బాలహు సేని,వెంకటేశ్వర్లు,శివ పాల్గొన్నారు.

టెన్నిస్ బాల్ క్రికెట్ విజేత నంద్యాల జిల్లా జట్టు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన 4 వ జూనియర్స్ రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలలో విజేతగా నంద్యాల జిల్లా జట్టు నిలిచింది. శనివారం నంద్యాల,కడప జిల్లా జట్ల మధ్య జరిగిన ఫైనల్స్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నంద్యాల జిల్లా జట్టు 12 ఓవర్లలో 125 పరుగులు చేయగా కడప జిల్లా జట్టు 12 ఓవర్లలో 5 వికెట్లను కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేయడంతో నంద్యాల జిల్లా జట్టు 62 పరుగులతో విజయం సాధించి చాంపియన్‌గా నిలిచింది. విజేతగా నిలిచిన నంద్యాల జిల్లా జట్టుకు,రన్నర్స్‌గా నిలిచిన కడప జిల్లా జట్టుకు ట్రోఫీలను చక్రం బీడి,రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ముల్లా షబ్బీర్ అహమ్మద్, హెచ్ఎం కోటయ్య,విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్లా,దాతలు ఇంతియాజ్, ఇర్షాద్,శ్రీకాంత్‌లు ట్రోఫీలను, మెడల్స్‌ను,సర్టిఫికెట్ లను అందజేశారు. క్రీడాభివృద్ధికి ఎల్లవేళలా తమ వంతు సహాయ,సహకారాలు అందిస్తామని దాతలు తెలియజేశారు. అనంతరం హెచ్ఎంను,చైర్మన్‌ను దాతలను,జిల్లా కార్యదర్శులను,అంపైర్లను నంద్యాల జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమెంటోలను అందజేసి శాలువలతో సత్కరించారు. రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రేవంత్, జిల్లా కార్యదర్శి కడ్డీ మహబూబ్ బాషా,నంద్యాల జిల్లా ఎస్ఏ పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేంద్ర,నేషనల్ ఏ గ్రేడ్ అంపైర్ జగన్నాథరావు, పిడిలు దాదాపీర్,షేక్షావలి, నరసింహ, శ్రీనివాసులరెడ్డి,ప్రసాద్,ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - అవుకు : పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ వీదికి చెందిన జమ్ముగారి శివరామయ్య శుక్రవారం రాత్రి 10 గంటల 40 నిమిషాలకు మృతి చెందడంతో బలిజ సంఘం సభ్యులు శనివారం ఉదయం శివరామయ్య మృతదేహాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం శివరామయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ బలిజ సోదరులకు ఏ సమస్య వచ్చినా సంఘం ఆదుకోవడానికి సిద్ధంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు కునుకుంట్ల రమణ, సెక్రటరీ పొన్నపాటి రమణ, జాయింట్ సెక్రటరీ వేటూరి రమణ, జక్కా మధు, గాజుల కృష్ణ కుమార్, మావిళ్ళ సుబ్బన్న, గుర్రాల రామాంజనేయులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నూతన బ్రిడ్జి ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలోని 35 వార్డు సలీంనగర్లో కోటి 35 లక్షల రూపాయలతో నూతన బ్రిడ్జిని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, కమిషనర్ రవిచంద్ర రెడ్డి, వార్డు కౌన్సిలర్ చింపింగ్ బాసిత్ లు ప్రారంభించారు. ఎంతోకాలంగా సలీంనగర్, శ్యాంనగర్ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని, వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాల పట్టణంలోని చామకాలు బ్రిడ్జిలను పూర్తిచేసిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వానికే దక్కిందని అక్కడి ప్రజలు ఎంతో సంతోషంతో ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ సలీంనగర్, శ్యామ్ నగర్ నూతన బ్రిడ్జిని కోటి 35 లక్షల రూపాయలతో పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరి టీడీపీ నాయకులు నోరు తెరిస్తే అంతా మేమే చేశామని చెప్పుకోవడం పరిపాటిగా మారిందని వాళ్ళు చేయని వాటి ముందర కూడా సెల్ఫీలు దిగి ఫేస్బుక్ లో ఫోటోలు పెట్టే పరిస్థితికి వచ్చారని ఎద్దేవా చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, వార్డు వైసీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ మహబూబ్ బి, పెద్ద మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

విశాలాంధ్ర - ఉయ్యాలవాద : వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నర్సిపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.15 లక్షలతో నిర్మించిన రెండు సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఆర్థిక సంవత్సరం మరింత చేయూతతో స్థానిక సంస్థల నిర్వహణ కోసం కొన్ని గ్రాంట్లు విడుదల చేస్తూ ఉందన్నారు. వీటి ద్వారా గ్రామాల్లో అంతర్గత రహదారులు, మురికి కాలువ నిర్మాణాలతో గ్రామాలు మరింత సుందరీకరణకు సాధ్యమవుతూ ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మీదేవి, మండల అధ్యక్షురాలు బుద్ద భాగ్యమ్మ, గ్రామ సర్పంచ్ పల్లె గురుప్రసాద్ రెడ్డి, మండల రైతు సలహా కమిటీ చైర్మన్ పోచ రాధాకృష్ణారెడ్డి,ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు రామకృష్ణారెడ్డి, ఫణీత్ కృష్ణ, వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశైలం సత్తా ఏంటో చూపించారు... ఇక్కడికి వచ్చిన జనం

- ఈ ప్రాంతంలో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం..
- ఊసరవెల్లి జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్..
- 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మండలంలో ని కరివేన గ్రామ సమీపంలో నుంచి 98వ రోజు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్రకు శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో వేలాది గా జనం, తెదేపా శ్రేణులు, అభిమానులు తరలి వచ్చారు. కరివేన నుంచి ప్రారంభమైన పాదయాత్రకు అడుగడుగున జనం హారతులు పడుతూ స్వాగతం పలికారు. పట్టణంలోని గౌడ్ సెంటర్లో గజ పూలమాలతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. ముందుగా బహిరంగ సభలో వారు మాట్లాడుతూ శ్రీశైలం ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రం. మల్లన్న ఆలయం, భ్రమరాంబికాదేవి దేవాలయం, మహానందీశ్వరుడి క్షేత్రం కొలువైన పుణ్యభూమి శ్రీశైలం, వృధాగా పోతున్న కృష్ణా జలాలను రాయలసీమకు తరలించాలని మొదట ఆలోచించింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు, వెలుగోడు జలాశయం నిర్మించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసారు. ఎంతో చరిత్ర ఉన్న ఈ ప్రాంతంలో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం అన్నారు. నన్ను అడ్డుకోవడానికి ఏ1 దగ్గర ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయి. పోలీసులను పంపితే ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి తగ్గేదేలేదు అని చెప్పాను. రోజుకో రంగు మార్చే ఊసరవెల్లి జగన్. అందుకే పేరు మార్చి ఊసరవెల్లి జగన్ అని పెట్టా ఊసరవెల్లి జగన్ ఈ మధ్య రెండు విషయాలు పదేపదే మాట్లాడుతున్నాడు. ఆ మాటలు వింటే ఊసరవెల్లి కూడా షాక్ కి గురవుతుందన్నారు. లక్ష కోట్ల ప్రజాధనం దొబ్బిన వాడు, లక్ష రూపాయల చెప్పులు వాడేవాడు , వెయ్యి రూపాయల నీళ్ల బాటిల్ తాగేవాడు పేదవాడా? సొంత పేపర్, ఛానెల్, సిమెంట్ కంపెనీ ఉన్నవాడు పేదవాడు ఎలా అవుతాడు? బెంగుళూరు యలహంక ప్యాలస్, తాడేపల్లి ప్యాలస్, హైదరాబాద్ ప్యాలస్, ఇడుపులపాయ ప్యాలస్, ఇప్పుడు వైజాగ్‌లో ప్యాలస్ లు ఉన్నవాడు పేదవాడా? 2024 ఎన్నికల్లో కోటీశ్వరుడు జగన్ కి కూటికి లేని పేదలకు మధ్య యుద్ధం జరగుతుందన్నారు. కృష్ణాపురం గ్రామంలోని లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి చెందిన 40 ఎకరాల భూమిని చీటింగ్ చక్రపాణి అనుచరుడు పుల్లారెడ్డి కబ్జా చేసి అమ్మేసు కున్నాడు. శ్రీశైలం లో ఎవరు రియల్ ఎస్టేట్ వెంచర్ వెయ్యాలి అన్నా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి అన్నా చీటింగ్ చక్రపాణి తమ్ముడు శిల్పా భువనేశ్వర రెడ్డికి 10 శాతం కప్పం కట్టాల్సిందే. శ్రీశైలం సమీపంలోని సున్నిపెంటలో చీటింగ్ చక్రపాణి అనుచరు లు వడ్డి వెంకటరెడ్డి, గుండయ్య ఇరిగేషన్ భూములు పది ఎకరాలకు పైగా కబ్జా చేశారు. లాడ్జ్ లు కూడా కట్టేసారు. సున్నిపెంటలో డ్రైవర్ అసోషియేషన్ భూములు ఆక్రమించి ప్లాట్లు వేసి అమ్మేసారు చీటింగ్ చక్రపాణి అనుచరులు. ఆత్మకూరు లో చీటింగ్ చక్రపాణి అనుచరుడు అంజాద్ అలీ రూ.10 కోట్లు విలువ చేసే అసైన్డ్ భూములను కబ్జా చేసాడు. సర్వే నంబర్ 825/ఏ1 లో ఉస్సేన్ సాహెబ్ కి చెందిన భూమి ని అంజాద్ అలీ కబ్జా చేసాడు. బాధితుడు ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు.

ఆత్మకూరులో గుండ్లమ్మ వాగును చీటింగ్ చక్రపాణి అనుచరులు ఆక్రమించి ప్లాట్లు వేసి అమ్మేసారు.బండి ఆత్మకూరు మండలంలో అటవీ సమీప ప్రాంతాల్లో ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.చీటింగ్ చక్రపాణి శ్రీశైలం ప్రజలకు అనేక హామీలు ఇచ్చాడు. ఒక్కటైనా నిలబెట్టుకున్నారా? శ్రీశైలం కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసి ఇళ్లు కట్టిస్తానని హామీ ఇచ్చాడు. షాపులు తక్కువ ధరకు కేటాయిస్తా అన్నాడు. ఆత్మకూరులో తాగునీటి సమస్య తీర్చడానికి రూ.116 కోట్లతో పనులు ప్రారంభిస్తే ఆ పనులు వైసిపి ప్రభుత్వం ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. టిడిపి హయాంలో సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రూ.116 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేసాం. జగన్ ప్రభుత్వం కరెంట్ బిల్లులు, నిర్వహణకు నిధులు ఇవ్వకపోవడంతో సాగునీరు అందని దుస్థితి. నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లు వేస్తాం. అరటి, పసుపు రైతులు పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత నాదన్నారు. శ్రీశైలం నియోజకవర్గం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కి పూర్వ వైభవం రావడం తథ్యం

విశాలాంధ్ర - నంద్యాల : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో నంద్యాలలో అంబరాన్ని అంటిన సంబరాలలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు. నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 224 స్థానాలకు గాను 136 సీట్లలో విజయ దుందుభి మోగించింది. నంద్యాల పార్టీ ఆఫీసులో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఊరేగింపుగా వెళ్లి నూనెపల్లె సర్కిల్ నందు శ్రీనివాస సెంటర్ మీదుగా గాంధీ చౌక్ కు వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచారాలను కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర ప్రజలు ఎంతో విజ్ఞత కలిగిన వారు అభివృద్ధిని, సంక్షేమాన్ని ఇచ్చే కాంగ్రెస్ పార్టీని చూసి పెద్ద ఎత్తున ఓట్లు వేసి కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉకొటు వాసు, ఎస్సీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ కరాటే బాలకృష్ణ, సేవ దళ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, బీసీ సెల్ నంద్యాల జిల్లా అధ్యక్షులు సంపంగి రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఎస్వైడి ప్రసాద్, మైనార్టీ నాయకులు చాబోలి సలాం, పాల మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో దేశంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు హాఫీజ్ శంసుల్ హక్ ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో ఒకరినొకరు ఆనందంతో స్వీట్లు తినిపించుకుని, పటాసులు పేల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో బిజెపి పార్టీని ఓడించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మూడు లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు మాఫీ, మహిళలకు రూ.500 కే గ్యాస్ సిలిండరు తో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు పూర్తి ఇవన్నీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తద్వారా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారనీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాలన్నారు. ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు హుస్సేన్ బాషా, వెంకటసుబ్బయ్య యాదవ్, నాగయ్య, భాష, మైకల్, కొండపల్లి జాఫర్, షేక్షావలి పాల్గొన్నారు.

యువకుడికి జైలు శిక్ష

విశాలాంధ్ర - ఉయ్యాలవాద : ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన హుస్సేన్ అయ్య అనే యువకుడికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ జడ్జి అబ్దుల్ రెహమాన్ 22రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సత్య నారాయణ తెలిపారు. శనివారం ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఈనెల 1వ తేదీన వాహనాలు తనిఖీ చేస్తుండగా పై యువకుడు మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతూ పట్టుబడ్డదన్నారు. ఈమేరకుకేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వెల్లడించారు.

దవాఖానకు వెళ్లాలంటే దారి నరకం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు ప్రతి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. అయితే దొర్నిపాడు మండల కేంద్రంలో ఈ దవాఖానకు రోగులు వైద్యం కోసం వెళ్లాలంటే దారి నరకంగా మారింది.. మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లేందుకు వంకపై బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. వంక పై అక్రమ కట్టడాలు కట్టడంతో నీళ్ల తాకిడికి గత కొన్ని రోజుల క్రితం బ్రిడ్జికి ఏర్పాటు చేసిన గోడతోపాటు బ్రిడ్జి పడిపోవడంతో వైద్యశాలకు రోగులు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. ఇంతే కాకుండా అత్యవసర సేవల కొరకు మెరుగైన వైద్యం కోసం రోగులను తీసుకెళ్లడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108,104 వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో వాహనాలు వైద్యశాలలోనికి వెళ్లడానికి దారి సౌకర్యం లేక బయట పెట్టుకోవలసిన దుస్థితి ఏర్పడింది.. దీంతో రోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు.

నిఖా వేడుకకు హాజరైన బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లి : ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె పట్టణానికి చెందిన అక్బర్ బాషా కుమారుడు, బనగానపల్లె పట్టణం బీసీ కాలనీ కీ చెందిన అబ్దుల్ అజీమ్ భాష కుమార్తె "నిఖా" కార్యక్రమంలో పాల్గొన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి,పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు పని కల్పించాలి

విశాలాంధ్ర - వెలుగోడు : ఉపాధిహామీ కూలీల డిమాండ్ల సాధనకై మే 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జిల్లా కలెక్టర్ ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివ నాగరాణి, జిల్లా సహాయ కార్యదర్శి నరసింహనాయక్‌లు అన్నారు. వెలు గోడు పట్టణ శివారు ప్రాంతంలో చిన్న చెరువు వద్ద జరుగుతున్న పనుల వద్ద కూలీలతో మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు ఉపాధి కలిగించే పనిని కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించి పని ప్రదేశాలలో ఫోటో యాప్ తో కూలీలను మానసికంగా వేధిస్తుందన్నారు. ఉపాధి కూలీలు ఐక్యంగా పోరాడే 2005చట్టం లోబడి ఉపాధి పనిని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు పని కల్పించాలని, రెండు పూటల పనిని రద్దు చేసేంత వరకు కూలీలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని అన్నారు. 2005 ప్రకారంగా ఉపాధి పనిని కల్పించి సమ్మర్ అల వెన్స్, పనిముట్లు ఇవాలని డిమాండ్ చేశారు. మేటీల సంఘం నాయకులు నూరుల్లా, శంకరమ్మ, పార్వతి, శివమ్మ, ఈశ్వరమ్మ, మరియమ్మ, పాల్గొన్నారు.

వెలుగోడులో యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర - వెలుగోడు : తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర వెలుగోడు పట్టణంలో ఆదివారం జరుగుతుంది. ఉదయం నల్లకాల్వ నుంచి బయలుదేరి వెలుగోడు చేరుకుంటారు. జూనియర్ కాలేజీ వద్ద హమాలీలు, గౌండాలతో సమావేశమౌతారు. అయ్యపు ఒడ్డి నగర్ వద్ద బెస్త వారి నుంచి, బుడగ జంగాల నుంచి వినతిపత్రం స్వీకరిస్తారు. పొట్టి శ్రీరాములు సెంటర్ లో కొద్దిసేపు ఆగుతారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఖలీలుల్లా ఖాన్ తెలిపారు. బోయరేవుల గ్రామం వద్ద రాత్రి బసకు ఏర్పాటు చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండలంలో 104 లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రభుత్వమే నేరుగా విధులు నిర్వహించాలని శని వారం వాహనాలను నిలిపి, నిరసన వ్యక్తం చేశారు. మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 104ఎంఎంయు వాహన సేవలను గతంలో మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని, 104 ఎంఎం యు ఉద్యోగులను కాంట్రాక్ట్ ఆప్కోస్లో అబ్జర్వ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, జి.ఓ.నంబర్ 4459 ప్రకారం పిఎఫ్,ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని,ప్రతినెల వేతన బకాయిలు సక్రమంగా తక్షణమే చెల్లించాలని,ఏపీ 104 ఎంఎంయు ఎంప్లాయి యూనియన్ సిబ్బంది డిఈఓ సురేష్ కుమార్, డ్రైవర్ వి. ప్రసాద్ నిరసన గళంతో ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి, డిమాండ్ల పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - చాగలమర్రి : పర్యావరణ పరిరక్షణ ప్రతి అందరి బాధ్యత అని డి.వనిపెంట ఫారెస్ట్ సెక్షన్ అధికారి కిషోర్ కుమార్ తెలియజేసారు. శనివారం డీఎఫ్ ఓ వినీత్ కుమార్, రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని డి వనిపెంట చెంచుగూడెంలో పర్యావరణం పై చెంచులకు అవగాహన కల్పించారు . వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరు ప్లాస్టిక్ వస్తువులను వాడకూడదని దీనివల్ల జరిగే నష్టాలను వివరించారు. గ్రామంలో పర్యావరణం లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఒక చెట్టును నాటాలన్నారు. అనంతరం గ్రామంలో ప్లాస్టిక్ వినియోగించం అంటూ చెంచులచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు మదన్ గోపాల్,సుభాష్,ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

నరసింహుని ఆదాయం 17లక్షలు

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానమునకు శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. వేకువ జాము నుంచే మెట్టు పూజలు,దీపాలు వెలిగించడం, మొదలగు మొక్కలు తీర్చుకున్నారు. తద్వారా శ్రీ స్వామివారి సేవ టికెట్లు, లడ్డు ప్రసాదం, కేశఖండనం టికెట్లు, విరాళాలు మొదలగు వాటి ద్వారా రూ.17,31,102/- రూపాయలు ఆదాయం వచ్చిందని,ఇందులో బనగానపల్లె పట్టణానికి కుమ్మరి శివరాం,లక్ష్మీ దేవి దంపతులు రూ.1,00,116/-లు, అలాగే కొలిమిగుండ్ల పట్టణానికి చెందిన భక్తులు లోకెపల్లి జయమ్మ రూ.1,00,016/-లను స్వామి వారి ఆలయ పునః నిర్మాణానికి సమర్పించినట్లు ఆలయ చైర్మన్ సీతా రామ చంద్రుడు,ఆలయ కార్యనిర్వహణాధికారి డి. పాండురంగా రెడ్డిలు తెలిపారు. భక్తులకు కోవిడ్ నిబంధనలకనుగునంగా దర్శనాలు కల్పించామని, విరాళాలు అందజేసిన భక్తులకు వారి లడ్డు, తీర్ధ ప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు.స్వామి వారికి విరాళాలు అందుకున్నవారిలోఆలయధర్మకర్తమండలిసభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

విశాలాంధ్ర - ఉయ్యాలవాద : ఇరు వర్గాలకు చెందిన వ్యక్తులు ఘర్షణ వద్ద సంఘటనలో స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. శనివారం ఎస్సై తెలిపిన వివరాల మేరకు ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మామిళ్ల రమణయ్య అనే వ్యక్తి సుద్దమల్ల గ్రామంలో వివాహ వేడుకలకు హాజరై ఇంటికి తిరిగి వస్తున్న తరుణంలో ఒగురు సుబ్రహ్మణ్యం, పెద్ద సుబ్బయ్యలు ఎదురుపడి పాత విషయాలను మనసులో పెట్టుకొని ఘర్షణ పడ్డారు. మాట మాట పెరిగి కర్రతో రమణయ్యను తలపై గాయపరచారు. అలాగే సుబ్రహ్మణ్యం కుమారుడు సాకేత్ ను రమణయ్య రాయితో కొట్టగా కుడి కాలుకు గాయమైంది. ఇరువురు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్పష్టం చేశారు.

పరిమితి మించితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పరిమితి మించి అధికలోడు, ప్రయాణికులను తరలిస్తున్న 14 ఆటోలను సీజ్ చేసినట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి శనివారం తెలిపారు. మండల పరిధిలోని ప్రధాన రహదారులలో ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలను నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న 14 ఆటో లను సీజ్ చేసి, ఆటో డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను వాహనదారులు పాటించాలని తెలిపారు. పశువులను తరలించే నాలుగు చక్రాల ఆటోలలో ప్రయాణికులను తరలించిన, పరిమితికి మించి ప్రయాణికులను తరలించిన, అధిక లోడుతో వాహనాలు వెళ్లిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా రహదారి నిబంధనలను పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మండల పరిధిలోని గ్రామాలలో ఆటో మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. 14 ఆటోలు సీజ్ చేసి ఆటోవాలా పై కేసు నమోదు చేసివారిని బనగానపల్లె కోర్టులో హాజరు పరచడంతో కోర్టు వారు జరిమానా విధించినట్లు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 14, మే 2023

జాబు కార్డులు పెంచేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూల్ మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన జాబ్ కార్డులను పెంచేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు కృషిచేయాలని డ్వామా పీడీ అమర్ నాథ్ రెడ్డి కోరారు. కర్నూల్ మండల ప్రజాపరిషత్ ఆవరణంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించిన సోషల్ ఆడిట్ ను నిర్వహించారు. కర్నూల్ రూరల్ మండలంలోని మొత్తం 749 పనులకు 5కోట్ల 49లక్షల 19వేల 351 రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందులో ఉపాధి హామీ పనులు 706, పంచా యతీ రాజ్ కింద 34, ఆర్డబ్ల్యూఎస్ 1, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ 3, సోషల్ ఫారెస్ట్ కింద 5 పనులు చేపట్టామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డ్వామా అదనపు పిడి సలీం భాష, డివిఓ సిద్దలింగమూర్తి, కర్నూల్ మండలం పంచా యతీ రాజ్ ఏఈఈ రవి మోహన్ రెడ్డి,ఎస్ ఆర్ పి మల్లికార్జున, సి ఏ పి డి లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి చూపించకపోతే చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు : ఇళ్ల నిర్మాణాలలో పురోగతి చూపించకపోతే చర్యలు తప్పవని మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. శనివారం ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్ లతో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ అమలుపై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి బేస్మెంట్ లెవెల్ వరకు కట్టుకుని ఆపేసి ఉన్నారని, అలాంటి వారి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశిం చారు. తర్వాతి స్టేజ్‌కు వెళ్లకుండా అలా మధ్యలో వదిలేయ కూడదని లబ్ధిదారులకు తెలియ చేయాలని కలెక్టర్ సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు,ఎంపీడివోలు, తహశీల్దార్లు, హౌసింగ్ ఏఈలు ఈ అంశంపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఇంకా 16వేల ఇళ్లు బిలో బేస్మెంట్ లెవెల్‌లోనే ఉన్నాయన్నారు. బిలో బేస్మెంట్ లెవెల్ ఇళ్లు ఎన్ని కన్వర్షన్ అయ్యాయి, బేస్మెంట్ లెవెల్ నుంచి తర్వాతి స్టేజ్ కి ఎన్ని వెళ్ళాయి, ఎంత ఖర్చు చేశారు అనే అంశాల మీద సమీక్ష ఉంటుందన్నారు.చివరి మూడు స్థానాల్లో ఉన్న మండలాల అధికారులపై ప్రత్యేక దృష్టి పెడతాం అన్నారు బిలో బేస్మెంట్ లెవెల్‌లో స్టేజ్ కన్వర్షన్ తప్పకుండా జరగాలన్నారు. 8వతేది బిబిఎల్ స్టేజ్ లో 16,429 ఉండగా, 12వ తేది నాటికి బిబిఎల్ స్టేజ్‌లో 16,186 లుగా నమోదయ్యాని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇదే విధంగా స్టేజ్ కన్వర్షన్ చేయా లని హౌసింగ్ సిబ్బందికి సూచించారు. స్టేజ్ కన్వర్షన్‌లో పురోగతి చూపించని మద్దికెర, అస్పరి, ఎమ్మిగనూరు (అర్బన్), గూడురు ఏఈలను, ఏఈలను ఎందుకు పురో గతి చూపించలేదని కలెక్టర్ నిలదీశారు. పురోగతి చూపక పోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ ఏఈలు, తహశీల్దార్లు సమిష్టిగా కృషి చేస్తే పురోగతి సాధ్యం అవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యంలో నందవరం మండలం25 శాత ం, హాలాహర్వి మండలం30శాతంమాత్రమే పనులు కల్పించారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సరైన ప్రణాళిక రూపొందించుకొని వచ్చే వారానికి లేబర్‌మొబి లైజేషన్ శాతాన్ని పెంచేదిశగా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిఅమర్నాథ్‌రెడ్డి,ఎంపిడిఓలనుకలెక్టర్ ఆదేశించారు.

జిఓ నెంబర్ 1 రద్దు చేయడం పట్ల హర్షం

విశాలాంధ్ర - నందవరం : వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేస్తూ కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ. అధికార వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షలతో ప్రశ్నించే వారిని గొంతు నొక్కి జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చింది. ప్రజాస్వామ్య బద్ధంగా పౌరుల హక్కులు కాలరాచే పద్ధతులు అధికార వైసిపి ప్రభుత్వం మానుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు లేవనెత్తుతాయి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని చట్టాన్ని గౌరవించాలి అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహించలేక నియంతృత్వ పద్ధతుల్లో ప్రజాస్వామ్యాన్ని అణిచి వేసి రాజ్యాంగ వ్యతిరేక చర్యలు చేపట్టడంలో భాగంగా జి ఓ నెం 1ని తీసుకుని అమలు చేసేందుకు పూనుకుందని, ఇప్పటికయినా జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తన తీరుని మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డయ్య,కాశిం,వీరేష్,తిమ్మప్ప,భీమన్న,తదితరులు పాల్గొన్నారు.

15న "స్పందన" కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 15వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో "స్పందన" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందనిజిల్లా కలెక్టర్ డా.జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : రాజకీయాలకు అతీతంగా సూదిరెడ్డిపల్లె గ్రామ సమస్యల పరిష్కారం కోసం పనిచేసే విధంగా దృష్టి సారించాలని కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ప్రభుత్వ అధికారులకు సూచించారు. కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని కర్నూల్ మండలం సూదిరెడ్డి పల్లె గ్రామంలో శనివారం కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్స్ తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూది రెడ్డి పల్లె గ్రామము లోని ప్రతి ఇంటి గడపకు వెళ్లి వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలలో వారికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్దిపొందారని వారికి వివరంగా వివరిస్తూ,ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకొని దానికి సంబంధించిన అధికారులకు తెలిపి దానికి పరిష్కారం మార్గం చూపుతూ ముందుకు సాగుతున్నారు. సూదిరెడ్డిపల్లె గ్రామానికి విచ్చేసిన కోడుమూరు ఎమ్మెల్యేకి స్థానిక వైసీపీ నాయకులు,కార్యకర్తలు ముందుగా ఘన స్వాగతం పలికారు. ఎంపీటీసీ కృష్ణ,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పసుపుల మహబూబ్ భాష,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కృష్ణ,పెద్ద ఈరన్న, కుమార్, రామకృష్ణ,సచివాలయంసిబ్బంది,వాలంటరీలు,అధికారులు పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీ సర్జికల్ క్లినిక్‌లో ఆధునిక వైద్యం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు గాయత్రిలో ఉన్న సూపర్ స్పెషాలిటీ సర్జికల్ క్లినిక్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీకి సంబంధించిన వ్యాధులకు మా హాస్పిటల్లో అత్యాధునికమైన పద్ధతిలో సర్జికల్ చికిత్సలు చేస్తామని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వి.సురేష్ కుమార్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జీఐ ఆంకాలజీ, అడ్వాన్సుడ్ లాపరోస్కోపీ, లివర్ ,గాల్బ్లాడర్, పాన్ క్రియాస్,కోలోరెక్టల్, హెర్నియా ,పైల్స్, ఫిస్టులా మరియు లేజర్ ట్రీట్మెంట్ విభాగాలలో ఆధునికమైన పద్ధతులలో అతి సులభంగా చికిత్సలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ అవకాశాన్ని రాయలసీమ ప్రాంతవాసులు, తెలంగాణలోని గద్వాల, మహబూబ్నగర్ ప్రాంతాల వారు వినియోగించుకోవాలని కొరారు.

నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు జాబ్ మేళా

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఈ నెల 26న కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్‌లో జాబ్ మేళా పోస్టర్‌ను ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి,శిక్షణ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు నిర్వహిస్తున్న జాబ్ మేళాలో గ్రీన్ టెక్, హెటిరో, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, జియోమార్ట్, హీల్ మై ఫ్యామిలీ, ముత్తూట్ ఫైనాన్స్, బిఎమ్ఎస్ సెక్యూరిటీస్, వన్ పాయింట్ వన్ సొల్యూషన్ తదితర కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ జాబ్ మేళాకి హాజరయ్యే అభ్యర్థులు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పిజి, ఐటిఐ, డిప్లొమా, ఎంబిఎ,బిటెక్ విద్య అర్హత తో పాటు 18సం.రాల నుండి 40సం.రాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులందరికి నెలకి 10,000/- రూపాయల నుండి 25,000/- రూపాయల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. కర్నూలు జిల్లాలో అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,ప్లేస్మెంట్ సభ్యులు, సాయి తేజ,సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లి చేసుకోబోయే దంపతులకు తాళిబొట్టు, కాలి మెట్టెలు, పట్టుబట్టలు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సౌజన్యంతో టీజీవి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ వివాహం చేసుకోబోతున్న నూతన జంటలకు నగరంలోని సంకల్ భాగ్‌లోని తమ నివాసంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి శ్రీమతి టీజీ రాజ్యలక్ష్మి తాళిబొట్టు, కాళ్ల మెట్టెలు, పట్టు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈనెల 16వ తేదీ టీజీవి ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూ సామాజిక వర్గానికి చెందిన 35 జంటలు, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన 9జంటలు, క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందిన 8జంటలు మొత్తం 52జంటలు వివాహం చేసుకోబోతున్నాయి. ఈ జంటలకు వీటితోపాటు ఒక్కొక్క జంటకు 60 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని టీజీవీ ట్రస్ట్ పెళ్ళి చేసుకునే 16 వా తేది అందిస్తోంది. నగరంలోని సంకల్ భాగ్ లోని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివాహం చేసుకోబోతున్న జంటలతో పాటు వారి బంధువులు టిజీవీ ట్రస్ట్

ప్రతినిధులు పాల్గొన్నారు. తమ వివాహాలకు సహాయం చేసిన టీజీ వెంకటేష్‌కు పెళ్లి చేసుకోబొతున్న నూతన జంటలు ధన్యవాదాలు తెలిపారు.

వైసీపీ ప్రభుత్వాన్ని దీవించాలి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 20వార్డ్ 53వ సచివాలయం,మారుతి మెగాసిటీలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి వార్డులోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ, జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్ ఏ.నాగ లక్ష్మీరెడ్డి,కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్లు... వైజా.అరుణ,సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు. దండు లక్ష్మీకాంత్ రెడ్డి,సంగాల సుదర్శన్ రెడ్డి,ఎరుకల వెంకటేశ్వర్లు,మిద్దె చిట్టెమ్మ,కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర రెడ్డి,కర్నూలు డి.ఏ.ఏ.బి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతు రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షుడు యూనిస్ భాష, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు.. .వైజా.బాల చంద్ర రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర - నందవరం : జగన్ ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి జరిగిన దాఖలు లేవని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయ్ మాధవరావు అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు అది చేశాం,ఇది చేశాం అన్నారు. కానీ,ఏ గ్రామంలో నైనా పిడికెడు మట్టివేసిన పాపాన పోలేదని ఆరోపించారు. అలాగే నందవరం మండలంలో ఆసరా పథకం ఇంకా రాని గ్రూపులకు మొత్తం 70 గ్రూపులకు అందలేదని, ఎమ్మిగనూరు నియోజకవర్గ మొత్తం 350 గ్రూపులకు ఆసరా పథకం రాలేదు అన్నారు. ఇకపోతే ఇప్పుడు ఒక కార్యక్రమం నిర్వహించారు జగనన్నకు చెబుతాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏం చెప్తారు ప్రజలు, ఏమైనా సమస్య వస్తే ఈ నెంబర్ కు కాల్ చేయాలంట 1902 ఫోన్ కాల్ చేయ మన్నారు,ఆ ఫోన్ కాల్ చేస్తే ఎవరూ లిఫ్ట్ చేయడం లేదు, ప్రజల కు సమస్యలు వస్తే ఈ ఫోన్ కాల్ చేస్తే పట్టించుకునే నాథుడే లేరు అని ఎద్దేవా చేశారు మాధవరావు దేశాయ్. 1902 ఈ నెంబర్ అర్థం ఒకటి అంటే ఒక్కసారి అవకాశం ఇచ్చారు అని అర్థం, 9అంటే అర్థం ఈ 9నవరత్నాలు తీసుకొచ్చి ఈ రాష్ట్రాన్నికీ ఆర్థిక పరిస్థితిని కుదిలు పరిచారు, సున్నా అంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని జీరోకు తీసుకొచ్చారు, రెండు అంటే అర్థం రెండోసారి అవకాశం ఇవ్వండి అని అర్థం ఇప్పటికై ప్రజలు అర్థం చేసుకున్నారు. ఈ రాష్ట్రాన్ని ఈ విధంగా పరిపాలించిన జగన్మోహన్ రెడ్డికి రాబోయే రోజులు ప్రజ లేతగిన గుణపాఠం చెప్తారని, ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.

సీబీఎస్ఈ పది ఫలితాలలో రిడ్జ్ ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : సీబీఎస్ఈ పది ఫలితాలలో రిడ్జ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఉత్తీర్ణతతో ఉత్తమ ప్రతిభ కనబరి చారు. హేమ సాగరిక 483, హర్షిత సాయి 480, సంహిత 477, మహిత సాయి ఖుషి 473, గౌతమ్‌రెడ్డి470, జగన్469 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. పాఠశాల సీఈవో గోపీనాథ్, ప్రిన్సిపల్ రాజేంద్రన్ మాట్లాడుతూ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారని తెలిపారు. ఈ ఫలితాలలో 95 శాతం పైన 4గురు, 90 శాతం పైన 17, 85% పైన 31, 80 శాతం పైన 47మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థివిద్యార్థులతో పాటు మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని వారు అభినందించారు.

హనుమాన్ జయంతికి భక్తులు తరలి రావాలి

విశాలాంధ్ర - హొళగుంద : హెళగుందలో స్వస్తి శాలివాహనసకి 1945 శోభ కృత నామ సంవత్సరం వైశాఖ కృష్ణపక్ష తిథి దశమి ఆదివారం రోజున అగ్ర హార ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆంజనేయస్వామి సేవాసమితి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం 6గంటల నుండి అగ్రహార ఆంజనేయ స్వామి వారికి ధూప దీప అర్చనాలు పంచామృత అభిషేకం ఆకు పూజలు నైవేద్యం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. భక్తులు ప్రజలు సేవ సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కావున సర్వ సబ్ భక్తులందరూ పై కార్యక్రమాలు పాల్గొని జయంతి మహోత్సవములును విజయవంతం చేసి స్వామి వారి కృపా కటాక్షములకు పాత్రులకు కావాలని అగ్రహార ఆంజనేయ స్వామి సేవా సమితి సభ్యులు విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - మహానంది : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వము ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా మహానంది మండలంలోని సీతారాపురం గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.శిల్ప సీతారామ పురం గ్రామంలో 40లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాల యం, మరియు 21 లక్షల రూపాయలతో నిర్మించిన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, 17 లక్షల రూపాయలతో నిర్మించిన వైఎస్ఆర్ గ్రామ హెల్త్ క్లీనిక్ భవనాలను ప్రారంభించరు శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ఏ విధంగా ఉంది అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని కుటుంబ సభ్యులను విచారించి వారి యోగక్షేమాలను తెలుసుకొని మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ మొత్తం తిరిగారు. ప్రభుత్వము సంక్షేమము అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తుందని.అన్నారు నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకువెళ్లిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. శ్రీశైలం వైస్సార్సీపీ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర రెడ్డి బుడ్డారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుడ్డారెడ్డి యశస్విని సర్పంచ్ బుడ్డా రెడ్డి తేజస్విని మహానంది దేవస్థానం చైర్మన్ మహేశ్వర్ రెడ్డి ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి గోపవరం పుల్లయ్య బండి రమణయ్య బండి శీను మండల గ్రామ ప్రజా ప్రతినిధులు మరియు వైస్సార్సీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - పత్తికొండ : కర్ణాటక ఎన్నికల ఫలితాలు మోడీకి చెంపపెట్టు అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు క్రాంతి నాయుడు ఆధ్వర్యంలో శనివారం స్థానిక నాలుగు స్తంభాల కూడలి దగ్గర బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో బిజెపిని ఇంటికి సాధనంపేందుకు ఇది తొలి అడుగని పేర్కొన్నారు. త్వరలో తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రమ నాయుడు, షబ్బీర్, నాగార్జున, చిన్న, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

గోనెగండ్ల : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో గోనెగండ్ల లో అంబరాన్ని అంటిన సంబరాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ యన్ ఖాసిం వలి, మండల కన్వీనర్ ఖాసిం వలిలు పాల్గొన్నారు. గోనెగండ్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 224 స్థానాలకు గాను 136 సీట్లలో విజయ ఢంకా మోగించింది.గోనెగండ్ల లో వైఎస్ ఆర్ సర్కిల్ దగ్గర బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణసంచారాలను కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర ప్రజలు ఎంతో విజ్ఞత కలిగిన వారు అభివృద్ధిని, సంక్షేమాన్ని ఇచ్చే కాంగ్రెస్ పార్టీని చూసి పెద్ద ఎత్తున ఓట్లు వేసి కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపడుతుంది అన్నారు. గణేష్,బగిలి దుద్ పీర,అజీమ్‌భాషా,రాంపురం వలి, పాల్గొన్నారు.

కోడుమూరు : కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగించిన నేపథ్యంలో కర్నూలు జిల్లా కోడుమూరులో రైతులు సంబరాలు చేసుకున్నారు. శనివారం వెలువడిన కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ స్థానాలతో గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ వారంతా స్థానిక కోట్ల సర్కిల్ వద్ద పెద్దఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. రైతులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల ఎందరో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ నేతత్వంలోని బిజెపి ప్రభుత్వంలో విచ్చలవిడిగా నకిలీ విత్తనాలు,పండిన పంటలకు గిట్టుబాటు ధరలులేక రైతులకు తీరని అన్యాయం జరుగిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే రైతులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.రైతులు తేనేశ్వరరెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి,ప్యాలకుర్తి సలీమ్, గోరంట్ల సద్దుల శ్రీను,టైలర్ భీముడు, వెంకటగిరిఅయ్యన్న,మిన్నెల్లా,కురువ వెంకటేశ్వర్లు తదితర రైతులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : కర్ణాటక ఎన్నికల్లో 130 సీట్లకు పైగా ప్రభంజనం సృష్టించిన కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, దేశ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె. లక్ష్మీనారాయణ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి కాసిం వలి, ఏన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు విరేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్లో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడయాత్ర కర్ణాటక కాంగ్రెస్ విజయానికి నాంది అని తెలిపారు. అవినీతి పాలలో బిజెపి ప్రభుత్వం కూరూకుపోయిందని తెలిపారు. రైతులు యువత నిరుద్యోగుల విద్యార్థుల సమస్యలు తీరాలంటే కాంగ్రెస్ కేంద్రంలో అధికారుముల్లోకి రావాలని తెలిపారు.చీరాలదొడ్డి కాజా, తాయప్ప, మురళి, కామయ్య బందే నవాజ్, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలులో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో ఆదోని నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి ర్యాలీగా బయలుదేరి కోట్ల విజయభాస్కర్ రెడ్డి సర్కిల్లో బాణసంచా పేలుస్తూ రాహుల్ గాంధీ,సోనియా గాంధీ జయహో అంటూ నినాదాలు హోరెత్తించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీలకంఠప్ప, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు దిలీప్ దోక మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నో కుయుక్తులు పండినప్పటికీ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపడం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. బిజెపి అవాస్తవాలను సినిమా థియేటర్లలో చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతూ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్న విషయాన్ని కన్నడ ప్రజలు జీర్ణించుకోలేకనే ఘనవిజయాన్ని కాంగ్రెస్ పార్టీకి బహుమానంగా అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దేశంలోని పలు రాష్ట్రాలులో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర దేశంలో ప్రజలను ఎంతగానో ప్రభావితం చేసిందని అభిప్రాయ వ్యక్తం చేశారు. రాజధాని ఢిల్లీ నడిబొడ్డున కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం సమయం దగ్గర పడుతుందని ఆశ వ్యక్తం చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయి నాథ్,కాంగ్రెస్ యువజన నాయకులు నిసర్ అహ్మద్, మద్దిలేటి, సుంకన్న, ఫరూక్ అహ్మద్,షేక్షావలి పాల్గొన్నారు.

చిప్పగిరి : కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 136 స్థానాల్లో గెలుపొందిన సందర్భంగా మండల కేంద్రమైన చిప్పగిరి లోనే అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య బాణసంచల పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఆయన పాత్రికేయు లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశంలోని బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని,. కనుక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమని త్వరలో జరగబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కూడా ఎన్నికలు ఎప్పుడా అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారు అన్నారు. చిప్పగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేగుల పాదు మంజునాథ్, బండమీద గోవిందు, కరెంటు గోవిందు, కొనకొండ్ల సుంకన్న, వినోద్‌కుమార్,బాలరాజు,శ్రీధర్,పాపన్న,శివ పాల్గొన్నారు.

హొళగుంద : కర్ణాటక అసెంబ్లీ ఫలితాలు కాంగ్రెస్‌పార్టీకి అనుకూలంగా రావడంతో కాంగ్రెస్‌పార్టీ నేతలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భాషా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మిఠాయిలు,కూల్ డ్రింకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నాయకత్వానికి మద్దతు సంపూర్ణంగా ఇచ్చారని వారికి కృతజ్ఞతలు తెలిపారు .కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఐదు వాగ్దానాలు నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నదని బిజెపి మతోన్మాద పార్టీని పారదోలి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ డిఎస్ హె సానుల్ల ,కాంగ్రెస్ పార్టీ నాయకులు డీఎస్ నూర్ నబి రసూల్,కరీం,ఇక్బాల్, మంగయ్య, అల్తాఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.